## నేడు విత్తనమేళా..

కొడంగల్, మే 23: మహబూబ్‌నగర్ జిల్లా లోని ప్రాతీయ వ్యవసాయ పరిశోధన కేం ద్రం, పాలెం ఆధ్వర్యంలో శుక్ర వారం విత్త న మేళా నిర్వహిస్తున్నట్లు వ్యవసా యా ధికారి రాజురాథోడ్ తెలి పారు. ఆసక్తి గల రైతులు ఉదయం 10 గంటల వరకు ప్రాం తీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రా నికి రావాల్సిందిగా కోరారు. వివిధ రకాల పం టలకు సం బంధించిన నాణ్యమైన విత్తన రకాలను అందుబాటులో ఉంచా మని, దాంతో పాటు పంటలకు సం బంధించి సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవ గాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున రైతులు ఈ అవ కాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

### వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

దోమ, మే 23: వర్షాకాలం ఆరంభం కా నున్న దృష్ట్యా అన్నదాతలకు మేలైన వంగడాలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో విత్తన మేళాను నిర్వహిస్తున్నారని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలి పారు. వరి, జొన్న, రాగులు, మొక్క జొన్న, వేరుశనగ, కందులు, మిను ములు, పెసర తదితర 16 పంటల్లోని 67 రకాలకు సంబంధించి మేలైన వం గడాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



కొనుగోళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

కొడంగల్, మే 23: ధాన్యం సేకరణ వేగ వంతం చేయాలని తహసీల్దార్ విజయ్ కు మార్ అన్నారు. గురువారం మండలం లోని పెద్దనందిగామ, పర్సాపూర్ గ్రామా ల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న క్రమంలో ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్ లకు సరఫరా చేయాలని సూచించారు.

# పాఠశాలల్లో వేగంగా పనులు

■ ఉమ్మడి మండలానికి రూ. 3.71 కోట్లు నిధులు ■ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహణ



బాపల్లితండా పాఠశాలలో ఫ్లోరింగ్ పనులు చేస్తున్న కూలీలు

బొంరాస్‌పేట, మే 23 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మన ఊరు-మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నది. వచ్చే నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన వసతి సౌకర్యాలు సమకూర్చాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలకు మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేసింది. బొంరాస్‌పేట మండలంలోని పాఠశాలల అభివృద్ధికి రూ.2.16 కోట్లు, దుద్యాల మండలానికి 1.55 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరు చేసిన నిధులను విడుతల వారీగా విడుదల చేస్తున్నారు.

ప్రస్తుతం అన్ని పాఠశాలలకు 25 శాతం చొప్పున నిధులు విడుదల చేసింది. పాఠశాలల్లో మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి వాటికి మొదటి ప్రాధాన్యం ఇచ్చి పనులు కొనసాగిస్తున్నారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి ఎక్కడా లీకేజీలు ఉండకుండా మరమ్మతులు చేపడుతున్నారు. వేసవి సెలవులైనా హెచ్‌ఎంలను పాఠశాలలకు రమ్మని పనులను ప్రారంభించి వేగవంతం చేస్తున్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు కూడా పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ పనుల్లో వేగం పెంచుతున్నా రు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం మండలంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు.



పూర్యానాయక్‌తండా పాఠశాలలో జరుగుతున్న విద్యుత్ పనులు

### పనులు చురుకుగా జరుగుతున్నాయి



బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి పనులు చేయిస్తున్నాం. తాగునీరు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికి ఆహ్లాదకరమైన వాతావ రణంలో అన్ని వసతులను కల్పించ డానికి కృషి చేస్తున్నాం. నిధులను సద్వినియోగం చేసుకుని పాఠశాల లను అభివృద్ధి చేసుకోవడానికి ఇది మంచి అవకాశం.

-కల్వకోటి రాంరెడ్డి, ఎంఈవో బొంరాస్‌పేట

## కల్యాణలక్ష్మి దరఖాస్తుదారులకు ఆన్‌లైన్ కష్టాలు

**-మదన్‌పల్లి గ్రామాన్ని దుద్యాల మండలంలో చూపిస్తున్న సైట్**

బొంరాస్‌పేట, మే 23 : మండలంలోని మదన్‌పల్లి గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో కష్టాలు ఎదురవుతున్నాయి. బొంరాస్‌పేట మండలంలో ఉన్న మదన్‌పల్లి గ్రామం ఆన్‌లైన్‌లో దుద్యాల మండలంలో చూపిస్తున్నది. దీంతో ఆడపిల్లల వివాహాలు చేసిన తల్లిదండ్రులు కల్యాణలక్ష్మి ఆర్థిక సాయానికి దరఖాస్తు చేయలేకపోతున్నారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచి ఈ సమస్య ఉంది. గ్రామానికి చెందిన పలువురు ఈ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా నేటి వరకు పరిష్కారం కాలేదు. ఒక్క కల్యాణలక్ష్మి సైట్‌లో మాత్రమే ఈ ఇబ్బంది ఉంది. మిగతా అంశాల్లో మదన్‌పల్లి గ్రామం ఆన్‌లైన్‌లో బొంరాస్‌పేట మండలంలోనే చూపిస్తున్నది. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ రవిని వివరణ కోరగా కల్యాణలక్ష్మి సైట్‌లో మదన్‌పల్లి గ్రామాన్ని దుద్యాల మండలంలో చూపిస్తున్న విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఈ పథకం కింద రూ.1000116ల ఆర్థిక సాయం చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని మదన్‌పల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## ■ ఉచిత సమ్మర్ క్యాంప్



కులకచర్ల, మే 23: కులకచర్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నారు. బాలికలకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. గురువారం హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్యాంపును పర్యవేక్షించారు. పిల్లలకు వివిధ రంగాల్లో నైపుణ్యాలను అందించడంతో పాటు మనోధైర్యాన్ని నింపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వందశాతం పనులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణనాయక్

కులకచర్ల, మే 23: పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా నిర్వహిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణనాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులు పూర్తి చేసేవిధంగా సహకరించాలని సూచించారు. ఈ నెల 30లోపు పాఠశాలల్లో వందశాతం పనులు పూర్తి చేయాలన్నారు. దీనితో పాటు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు వంద రోజుల పనిని కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు నిర్వహించాలని సూచించారు. కూలీలు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కరీమ్, ఏపీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్ హైకోర్టు తీర్పు హర్షణీయం

కులకచర్ల, మే 23 : మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్ హైకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్ అన్నారు. గురువారం కులకచర్లలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారత దేశంలో ఓబీసీలు గర్వపడేలా బుధవారం పశ్చిమ బెంగాల్ హైకోర్టు అక్కడి సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టులా నిర్ణయం తీసుకుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు జమిని సూర్యకాంత్, రాష్ట్ర నాయకుడు కాటన్‌పల్లి అంజిలయ్య, మాజీ సర్పంచ్ జానకీరాం, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్, మండల ప్రధాన కార్యదర్శులు హన్మంతు, నర్సింహారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు మహేశ్, కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, రాంచంద్రయ్య, రాములు, వెంకట్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాస్‌పోర్టు కేసులో మహిళ రిమాండ్

నాంపల్లి కోర్టులు, మే 23 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు కేసులో సీఐడీ దూకుడు పెంచింది. మద్రాసు హైకోర్టు ఎదురుగా ఉన్న మ్యాట్ ఇంటర్‌ప్రైజెస్‌లో సెల్స్ అడ్మిన్‌గా పనిచేస్తున్న ప్రియా ధర్మలింగం అనే మహిళను ఈ కేసులో 27వ నిందితురాలిగా చేర్చి, అరెస్టు చేశారు. ఆమెను రెండు రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ గురువారం సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. చంచల్‌గూడ మహిళా జైలులో ఉన్న నిందితురాలికి అధికారులు నోటీసులు జారీ చేశారు. పేరియస్వామితో 2020లో ప్రియకు పెళ్లి జరిగింది. మూడేండ్లు చెన్నైలో వీరిద్దరు కలిసి జీవనం సాగించారు. ఇద్దరి మధ్య ఏర్పడిన తగాదాల నేపథ్యంలో గతేడాదిగా భర్తకు దూరంగా ఉంటున్న ప్రియకు మోహన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం పెళ్లి వరకు వెళ్లినా, అనివార్య కారణాల వల్ల పెళ్లి జరగలేదు. మోహన్‌కు ఏజెంట్లతో ఉన్న పరిచయాల గురించి ఫోన్ ద్వారా ప్రియకు చేరవేశాడు. శ్రీలంకకు చెందిన వారి వివరాలను ప్రియకు అందించాడు. మోహన్ నెథర్‌ల్యాండ్‌లో ఉంటూనే ఫోన్‌ద్వారా ఏజెంట్ మురళి, గ్లోవియర్ నంబర్లను ప్రియకు అందజేయడంతో ఈ వ్యవహారాన్ని ఆమె నడిపింది. ఈ పరిచయం ప్రియను కటకటాల్లోకి నెట్టింది. ఆమెను సీఐడీ అధికారులు చెన్నైలో అరెస్టు చేసి, 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చగా.. 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. నకిలీ పాస్‌పోర్టుల తయారీ కోసం మురళికి ఆన్‌లైన్ ద్వారా డబ్బులను పంపించినట్టు సీఐడీ విచారణలో వెల్లడైనట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై నిరసన



అధికారికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

దోమ, మే 23 : మండల పరిధిలోని రాకొండ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, ఉప సర్పంచ్ కొత్త జంగయ్య గ్రామస్తులు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి రవికుమార్ సమీప బంధువులైన తోటయోని శ్రీనివాసులు రూ.2.50 లక్షలు కాజేశారన్నారు. అలాగే మాజీ సర్పంచ్ మరిది పనులు చేయకుండానే కార్యదర్శి సహకారంతో తప్పుడు ఎంబీ రికార్డులు సృష్టించి రూ.5.50 లక్షలు డ్రా చేసుకున్నారని తెలిపారు.

అధికారులు గ్రామాన్ని సందర్శించి పరిశీలించకుండానే తమ ఇష్టానుసారంగా తప్పుడు ఎంబీలు చేశారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఇష్టానుసారంగా వ్యవహరించి తప్పుడు లెక్కలు, బిల్లులు సూచించి మొత్తం రూ.9లక్షల నిధులను డ్రా చేసుకున్నారని తెలిపారు. పూర్తి విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు జి.నర్సింహులు, మజ్జిగ వెంకటయ్య, బండి చిన్న నర్సింహులు, సంతోష్, చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, కావలి లక్ష్మయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువ మంది కూలీలకు పని కల్పించాలి

బొంరాస్‌పేట, మే 23 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం లో ఉపాధిహామీ సిబ్బందితో ఆమె మండలంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ పనికి వచ్చేలా చూడాలని, వంద రోజుల పని లక్ష్యం చేరుకునేలా చూడాలన్నారు. హరితహారం నర్సరీలలో మొక్కలు ఆరోగ్యంగా ఉండాలని, వానకాలం నాటికి మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. రోడ్డు పక్కన మొక్కలు నాటడానికి పాదులు తీసి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఏపీవో మల్లికార్జున్, ఈసీ ఇలియాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that Sri Yanamala Basavaiah, S/o. Sri Y.Kondaiah, R/o. H.No. 14-44/3, Plot No.127, Near TKR Engineering College, R.N. Reddy Nagar, Colony, Meerpet, Balapur Mandal, Ranga Reddy District, has acquired the open Plot bearing No. 106, measuring 150 Sq.yards or 125.4 Sq.meters, situated at Nadargul Village, Balapur Revenue Mandal, Ranga Reddy District. The Plot is bounded by: North: Plot No. 105, South: Plot No. 107, East: 25' Wide Road, West: Plot No. 163. This plot was acquired from its lawful owner and possessor, Mr. C.Nishanth Reddy, for the future prospects of his family, in the name of his Daughter-in-law, namely Mrs. Yanamala Mounika, W/o. Y.Durga Rao, through a Regd. Agreement of Sale-cum-G.P.A. bearing Document No. 11046 of 2018, Dated 05-07-2018, Registered at S.R.O. Champapet, with his hard-earned money, and since then he has been in physical possession and enjoyment of the property.

It is to inform that the original Regd. Agreement of Sale-cum-G.P.A. bearing Document No. 11046 of 2018, Dated 05-07-2018, and its link sale deeds are in the safe custody of my client. However my client's Daughter-in-law, under the guise of the above Agreement of Sale-cum-G.P.A. in her name, is making hectic efforts to sell the above mentioned property, with a sole intention to cause financial loss to my client's family.

Therefore, my client hereby cautions the General public not to purchase or enter into any kind of transaction in respect of the above mentioned property. If any person(s) purchases or deals in any manner with the same, it will not be binding upon my client, and they will not acquire any rights or title over the above mentioned property. Hence this notice.

**T. KIRANKANTH REDDY,**
**M. CHANDRA SHEKAR REDDY,** Advocates
H.No. 11-15-146/1, Flat No. G-1,
Sai Ayyappa Nilayam, J.B.Colony, Road No. 3,
Saroornagar, Hyd-35, **Mobile No. 9246164335.**

# బీటీ రోడ్డు మట్టిమయం

**అర కిలో మీటర్ రోడ్డు కోసం ఏడాదిగా ఎదురుచూపులు**



తాండూరు రూరల్, మే 23 : అర కిలో మీటర్ రోడ్డు కోసం ఏడాదిగా ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. గతంలో ఉన్న బీటీ రోడ్డు ప్రస్తుతం మట్టి రోడ్డుగా మారింది. మండల పరిధిలోని కరణ్‌కోట రోడ్డు మరమ్మతులను పాలకులు పట్టించుకోవడం లేదు. దీంతో వాహనదారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గౌతాపూర్ చెక్ పోస్టు నుంచి కరణ్‌కోట గ్రామానికి వెళ్లే మార్గంలోని అర కిలో మీటర్ రోడ్డు కోసం ఆర్‌అండ్‌బీ అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ, పెన్నా, కలబురిగి సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. నిత్యం ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఉన్న బీటీ రోడ్డు మట్టిమయం కావడంతో వాహనాల రాకపోకలతో దుమ్ము, దూళి వస్తున్నది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున భారీ వాహనాలు రోడ్డుపై ఏర్పడే బురదలో కూరుకుపోయే అవకాశాలు ఉన్నాయి. దీంతో పక్క గ్రామం మీదుగా కరణ్‌కోటకు వెళ్తున్నారు. బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘణాపూర్, కరణ్‌కోట, ఓగిపూర్ గ్రామాలతోపాటు కర్నాటక సరిహద్దులోని గ్రామాల ప్రజలకు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వర్క్‌ఫ్రం హోమ్ పేరుతో బురిడీ

బంజారాహిల్స్, మే 23: ఇంట్లోనే ఉంటూ ఆన్‌లైన్ ద్వారా భారీగా డబ్బులు సంపాదించవచ్చంటూ యువతిని నమ్మించి మోసం చేసిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటగిరికి చెందిన కె.శ్రీవల్లికి ఆరునెలల కిందట ఓ మెసేజ్ వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా మంచి ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. దీంతో ఆ మెసేజ్‌లోని లింక్ ద్వారా ఆమె తన పేరును రిజిస్టర్ చేసుకుంది. ఇచ్చిన టాస్క్‌లు పూర్తిచేస్తూ కొంత పెట్టుబడితో నాలుగు నెలల్లో రూ.10 వేలు వరకు శ్రీవల్లి సంపాదించింది. దీంతో మరింత ఎక్కువ మొత్తంలో ఆదాయం రావాలంటే రూ.92వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని చెప్పడంతో.. ఆ మొత్తాన్ని పలు దఫాలుగా పంపించింది. డబ్బులు పంపించగానే యాప్ బ్లాక్ చేయడంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



వికారాబాద్, మే 23 : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గెరిగెట్‌పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం భవానీ మాత బండిశిల రథంపై అమ్మవారిని భక్తులు ఘనంగా ఊరేగించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, కౌన్సిలర్ అనితా అనంతయ్య పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి ..

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



బషీరాబాద్: వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బుయ్యని

కులకచర్ల, మే 23: రామలింగేశ్వర స్వామి, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పౌర్ణమి సందర్భంగా గురువారం మండల పరిధిలోని పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గిరిప్రదక్షిణ పాదయాత్ర చేశారు. భక్తుల కోరిక మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ చేయడం గొప్పనిర్ణయమని అన్నారు. గతంలో తాను జడ్పీటీసీగా ఉన్న సమయంలోనే పలు అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, బీజేపీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్న ఈశ్వరప్ప, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ కార్యదర్శి భీంరెడ్డి, వైస్ చైర్మన్ నాగరాజు, కులకచర్ల మాజీ సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, ఎంపీటీసీ జ్యోతిశ్రీనివాస్, ఘనాపురం వెంకటయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, కామునిపల్లి నర్సింహారెడ్డి, పెంటయ్య, నర్సింహులు, హన్మంతు, శంకర్, తిర్మలాపూర్ ఎంపీటీసీ రాంలాల్, అంజిలయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జాతర

బషీరాబాద్, మే 23 : మండల పరిధిలోని పర్వత్‌పల్లి గ్రామంలో వెలిసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30వ జాతర మహోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. తాం డూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు, జాతర నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. మహిళలు ప్రత్యేక వంటకాలు తయారు చేసి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు, ఊరేగింపు, రథోత్సవం, పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు వెంకట్‌రాంరెడ్డి, అజయ్‌ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, నాయకులు వెంకటేశ్ మహారాజ్, శంకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీకాంత్, చందర్ పాల్గొన్నారు.

## ■ ఆలయానికి విరాళం



పెద్దేముల్, మే 23 : మండల పరిధిలోని నాగులపల్లి హనుమాన్ దేవాలయానికి గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం రూ.30 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు విరాళాన్ని హనుమాన్ ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌కు అందించారు.ఈ కార్యక్రమంలో రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి, రఘు, శ్రీను, రాజు పాల్గొన్నారు.

## నేడు మండల సమావేశం

పూడూరు, మే 23: మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ మల్లేశం అధ్యక్షతన నిర్వహిస్తునట్లు ఎంపీడీవో పాండు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు ప్రత్యేక అధికారులు హాజరవుతారని తెలిపారు. కావు న ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో సమావేశానికి హా జరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962